

నమస్కారం..మీ ఓటు ఎవరికి?

- ఎమ్మెల్సీ ఓటర్లకు ఫోన్లు

- నాడి తెలుసుకునేందుకు ప్రధాన పార్టీల ప్రయత్నం



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నమస్కాం..ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరు ఎవరికి ఓటు వేయాలనుకుంటు న్నారు? అంటూ ఎమ్మెల్సీ ఓటర్లకు ఫోన్లు మొదలయ్యాయి ఓటర్ల నాడి తెలుసుకు నేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి...

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నాహాలు సాగుతున్నాయి. ఇప్పటికే తొలి దశ, రెండో దశ ఓట్ల నమోదు పూర్తయింది. తొలి దశకు సంబంధించి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా పూర్తయింది. రెండో దశ ఓట్లకు సంబంధించి వెరిఫికేషన్ సాగుతోంది. జిల్లాలో తొలి దశలో పట్టభద్రులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా 66,439 మంది, ఆఫ్‌లైన్ ద్వారా 1,233 మంది మొత్తంగా 67,672 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా 6,566, ఆఫ్‌లైన్ ద్వారా 30 మంది, మొత్తంగా 6,596 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. తొలి దశ డ్రాఫ్ట్ ఓటర్ల ఫోన్ నంబర్లు ఇప్పటికే ప్రధాన పార్టీల వద్దకు చేరాయి. దీంతో ఓటర్ల నాడి తెలుసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అభిప్రాయం పేరుతో ఓటర్ల నుంచి సమాధానాలు తీసుకు ఒటున్నారు. "నమస్కారం.. ఎమ్మెల్సీ పట్టభద్ర ఎన్నికల్లో మీరు ఏ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అనుకుంటున్నారు. వైసిపి అభ్యర్థికి అయితే 1 నొక్కండి, టిడిపి అభ్యర్థికి అయితే 2 నొక్కండి, ఇతర అభ్యర్థికి అయితే 3 నొక్కండి.." అంటూ ఐవిఆర్ఎస్ ద్వారా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్నారు. వారి నుంచి వచ్చిన సమాధానాలను బట్టి ఓటర్లలో ఎవరికి ఎక్కువ ఆదరణ ఉంది అనే విషయాలను అంచనా వేయనున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ అభ్యర్థులు తమ ప్రచారాన్ని ప్రారంభించారు. పలు సంస్థలకు వెళ్లి పట్టభద్రులను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మరో వైపు టిడిపి, వైసిపి అభ్యర్థులు డిజిటల్ ప్లాట్‌ఫారంను కూడా ప్రచారం కోసం వినియోగిస్తున్నారు. "నేను మీ ఎమ్మెల్సీ అభ్యర్థిని, ఎమ్మెల్సీ పట్టభద్ర ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.." అంటూ ఓటర్ల ఫోన్లకు ఐవిఆర్ఎస్ ద్వారా ఫోన్లు చేయిస్తున్నారు. కస్టమర్ సర్వీసుల తరహాలో అభ్యర్థులు తమ వాయిస్‌ను రికార్డింగ్ చేసి ఫోన్ ద్వారా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అందులోనూ టిడిపి, వైసిపి అభ్యర్థులు పోటీ పడి మరీ ప్రచారాన్ని సాగిస్తున్నారు.

నెలలోగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

- ఎస్‌సి కమిషన్ చైర్మన విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నెలలోగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్నొన్నారు. ఆదివారం కర్నూలు నగరం జోహరాపురం గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ దళిత సంఘాల నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఇలాంటి ముఖ్యమైన కూడలిలో తప్పనిసరిగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది ఇక్కడ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ ఆమోదం తెలపడంతో గ్రామంలోని పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డిఒ హరి ప్రసాద్, తహశీల్దార్ రమేష్, కెవిపిఎస్ నగర ఉపాధ్యక్షులు విజయ్, అధ్యక్షులు రమణ సమాచార హక్కు చట్టం జిల్లా నాయకులు జయన్న, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కిరణ్, దామోదరం సంజీవయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పోతుల శేఖర్, మాజీ కార్పొరేటర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ చైర్మన విక్టర్ ప్రసాద్

ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జెవివి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఆదివారం ముగిశాయి. సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు జరిగాయి .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 40టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ భరత్, ఎండోక్రినాలజిస్ట్, భరత్ హాస్పిటల్స్ , సెయింట్ జోసఫ్, సిస్టర్ స్టాన్సిలాస్ విద్యాసంస్థల అధినేత శౌరీల్ రెడ్డి మాట్లాడారు. జిల్లాస్థాయిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 40 యేళ్లగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులను ప్రశ్నించే వారిగా, సమాజంలో ఉండే మూఢనమ్మకాలను ప్రశ్నించడానికి యువత ముందుకు రావాలని కోరారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న అజ్ఞానాన్ని, తొలగించాలంటే ఈనాటి యువత అవసరం ఎంతో ఉందన్నారు. యువత అశాస్త్రీయ భావాలతో తమ జీవితాలను మొదలుపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఉత్సాహం చూపడం లేదని అన్నారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న అనేక అంశాలు అనగా గ్రహణాలు ఏర్పడడం నుండి అంగారక గ్రహానికి రాకెట్లు పంపించడం వరకు శాస్త్రీయ దృక్పథం ఆలోచించినట్లయితే దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ కె. బడేసాహెబ్, జిల్లా నాయకులు ఖాజాహుస్సేన్ మాట్లాడుతూ జిల్లాలో స్కూల్ లెవెల్‌లో 10వేల మంది విద్యార్థులు చెకుముకి సంబరాలు చేశారన్నారు. మండల జిల్లా స్థాయిలో కూడా వందలాది టీంలు పాల్గొని చెకుముకి సంబరాలను జయప్రదం చేశారన్నారు. సైన్స్ చదవడం వల్ల శాస్త్రీయ దృక్పథం ఏర్పడదని, శాస్త్రీయ ఆలోచన విధానం కలిగినట్లయితేనే వస్తుందాన్నారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో 40 టీంలు పాల్గొనగా అందులో ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలల నుండి ఎపిజె అబ్దుల్ కలాం స్కూలు మొదటి స్థానాన్ని ,ప్రైవేటు స్కూల్ నుండి మాంటి ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి స్థానాన్ని పొందారన్నారు. వారు జనవరి 7, 8 తేదీలలో కడపలో జరగబోయే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల నుండి రెండవ మూడవ స్థానాలను కూడా ఎపిజె అబ్దుల్ కలాం , జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ వీవర్స్ కాలనీ ఎమ్మిగనూరు, ప్రయివేటు స్కూళ్లలో రెండు మూడు స్థానాలను సిస్టర్ స్టాన్సిలాస్ స్కూలు కైవసం చేసుకుందన్నారు. ముఖ్య అతిథులు డాక్టర్ భరత్‌రెడ్డి చెకుముకి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను, విజేతలను అభినందించారు. సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సివి సత్యనారాయణ , జన విజ్ఞాన వేదిక నాయకులు విజయ్ కుమార్, సుమన్, కె.సికందర్, చంద్రశేఖర్, ఆజాద్, వెంకటేష్, సాయి ఉదయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెయింట్ జోసఫ్, సిస్టర్ స్టాన్సిలాస్ విద్యాసంస్థల అధినేత శౌరీల్ రెడ్డి, చిత్రంలో తదితరులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ భరత్

జిల్లాపై మాండూస్ ప్రభావం

- అన్ని మండలాల్లోనూ వర్షం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మాండూస్ తుపాను ప్రభావం కర్నూలు జిల్లా మీద కూడా పడింది. జిల్లాలోని 26 మండలాల్లోనూ మోస్తరు వర్షం కురిసింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకూ వర్షం కురిసింది. ఆదివారం కూడా తేలికపాటి జల్లులు కురిసాయి. వర్షం ఆగి ఆగి కురిసింది. వర్షం ఆగిన సమయం లోనూ మేఘావృతమై చల్లగాలులు వీచాయి. వర్షం, గాలులకు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వచ్చేందుకు ఆసక్తి చూపలేదు. జిల్లాలో అత్యధికంగా వెల్దుర్తి మండలంలో 26.4 మిల్లీమీటర్లు, అత్యల్పంగా కర్నూలు రూరల్ మండలంలో 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కృష్ణగిరి మండలంలో 25.2, కర్నూలు అర్బన్ మండలంలో 24.2, కోడుమూరు మండలంలో 21.6, ఆలూరు మండలంలో 20.4, ఓర్వకల్లు మండలంలో 20.2, కల్లూరు, నందవరం మండలాల్లో 18.2, ఎమ్మిగనూరు మండలంలో 17.4, కోసిగి మండంలో 16.4, దేవనకొండ మండలంలో 16, ఆదోని మండలంలో 15.6, సి.బెళగల్, గోనేగండ్ల మండలాల్లో 15.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆస్పరి మండలంలో 15, మంత్రాలయం మండలంలో 13.6, పత్తికొండ మండలంలో 13.4, హొళగుంద మండలంలో 12.4, కౌతాళం మండలంలో 12.2, చిప్పగిరి మండలంలో 11.8, హాళహర్వి మండలంలో 11, పెద్దకడబూరు మండలంలో 10.4, మద్దికెర మండలంలో 10.2, గూడూరు, తుగ్గలి మండలాల్లో 9.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా సరాసరిన 15.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం 8 మిల్లీమీటర్లు కాగా ఇప్పటికే 16.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షం ప్రభావంతో కర్నూలు నగరంలో ఆదివారం రోడ్లన్నీ పలుచగా కనిపించాయి. ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచింది. తుపాను ప్రభావంతో పంట చేలలోని వరి, కంది పంటలు నేలకొరిగాయి. ఇప్పటికే కోసి కల్లాల్లో ఆరబెట్టిన వరి, కంది ధాన్యం వర్షానికి తడిసిముద్దయింది.

పకడ్బందీగా

ఫ్యామిలీ ఫిజీషియన్ పథకం అమలు

ప్రజాశక్తితో డిఎం హెచ్ఒ డాక్టర్ బి.రామగిడ్డయ్య

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



'రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ పథకాన్ని కర్నూలు జిల్లాలో పగడ్బందీగా అమలు చేయనున్నాం. ఈఏడాది అక్టోబర్ నుంచే ట్రయల్‌గా నిర్వహిస్తున్నాం. ఇప్పటికే వైద్యులు, కావల్సిన సిబ్బంది ఇంటర్వ్యూలు పూర్తయ్యాయి. స్టాఫ్‌నర్స్, పారామెడికల్ సిబ్బందిని భర్తీ చేసేందకు చర్యలు తీసుకుంటున్నాం.' అని డిఎంహెచ్ఒ డాక్టర్ బి.రామగిడ్డయ్య తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ స్కీం ఎలా అమలు అవుతుంది... ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే అంశాలపై ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన అనేక అంశాలను వెల్లడించారు.

ఫ్యామిలీ ఫిజీషియన్స్ పథకాన్ని ప్రభుత్వం ఎలా అమలు చేయనున్నది?

డిఎంహెచ్ఒ: రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియల్ స్కీమ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టింది. ఈ పథకం పగడ్బందీగా అమలు చేసేందుకు అవసరమైన వైద్యులను పారామెడికల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించుటకు చర్యలు తీసుకుంది. ఇప్పటికే అవసరమైన వైద్యులను ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేశాం. స్టాఫ్ నర్స్, పారామెడికల్ సిబ్బందిని భర్తీ చేయుటకు చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లాలో ఎన్ని పిహెచ్‌సిలు ఉన్నాయి, వైద్యులు పారామెడికల్ సిబ్బందిని ఎంత మందిని నియమిస్తున్నారు? .

డిఎంహెచ్ఒ: కర్నూలు జిల్లాలో 25 మండలాల్లో ఒక్కో మండలానికి ఒక 104 అంబులెన్స్ లను కేటాయించారు. ఇందుకుగాను 25 మంది వైద్యుల ను నియమించాం. జిల్లాలో 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక డాక్టరు, ఒక మేల్ అసిస్టెంట్ ఒక ఫిమేల్ అసిస్టెంట్, ఒక ఎంఎల్‌హెచ్‌పి, ఒక ఎల్‌జిఎస్ సిబ్బంది ఉంటారు. పిహెచ్‌సిల్లో వైద్యులు సెలవులు పెట్టిన సమయంలో వారి స్థానాల్లో విధులు నిర్వహించేందుకు స్పేర్ గా నలుగురు వైద్యులను నియమించాం. అలాగే లాంగ్ లీవ్ లో వెళ్లే వైద్యుల స్థానంలో ప్రత్యామ్నాయంగా మరో ఇద్దరు వైద్యులను నియమించాం. దీనివల్ల గ్రామీణ స్థాయి హెల్త్ కేంద్రాలలో వైద్య నిర్వహణ కుంటు పడకుండా ఉంటుంది. 104 అంబులెన్స్ వైద్య సిబ్బంది ఆరోగ్యశ్రీ డిశ్చార్జి కేసులను, పాఠశాల విద్యార్థులను, అంగన్వాడి కేంద్రాలు, దీర్ఘకాలిక రోగులను (మంచానికి పరిమితమైన వారు) పరీక్షించి వైద్య సేవలు అందిస్తారు. జిల్లా నోడల్ అధికారిగా 104 వాహనాన్ని డాక్టర్ రాజశేఖర్, ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ అధికారిగా డాక్టర్ మురళీకృష్ణ పర్యవేక్షిస్తున్నారు.

అర్బన్ ప్రాంతాలలో ఎలాంటి వైద్య సేవలు ఉంటున్నాయి?

డిఎంహెచ్ఒ: జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో 28 అర్బన్ హెల్త్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కర్నూలు నగరంలో 17, ఆదోనిలో 6, ఎమ్మిగనూరులో 4, గూడూరులో ఒకటి కేంద్రం ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో ఒక వైద్యుడు ఇద్దరు స్టాఫ్ నర్సులు ఒక ఫార్మసిస్టు ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒక లాస్ట్ గ్రేడ్ సర్వీసర్ ఉంటారు. 24 గంటలు విధులు నిర్వహించే వైద్య కేంద్రాలు 20 ఉన్నాయి. జీవో 143 ప్రకారం ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక ఫిమేల్ సూపర్‌వైజర్, ఒక ఎఫ్ఎన్ఒ, ఒక సిహెచ్ఒ, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక ఫార్మసిస్టు, ఒక ఎల్‌జిఎస్ సేవలందిస్తారు.

జిల్లాలో ఫ్యామిలీ ఫిజీషియన్ స్కీం ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి ఎప్పుడు వస్తాయి?

డిఎంహెచ్ఒ: ఈ ఏడాది అక్టోబర్ 21వ తేదీ నుంచి ఫ్యామిలీ ఫిజీషియన్ స్కీమ్‌ను ట్రయల్ రన్‌గా ప్రారంభించాం. సచివాలయాల్లో వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ లు ఏర్పాట్లు చేశాం. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఇక్కడ ఫీవర్, షుగర్, హైపర్ టెన్షన్, కౌమార బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు వైద్య సేవలు ఉందుతాయి. అర్బన్ హెల్త్ సెంటర్లలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు.





ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో పాల్గొన్న టిజి వెంకటేశ్, తదితరులు

ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉండాలి

టిడిపి కర్నూల్ ఇంచార్జి టి.జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : ఆర్యవైశ్యులందరూ ఐక్యమత్యంతో కలిసి ముందుకు సాగాలని కర్నూలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి.భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్ లో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ దక్షిణ ఎపి కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీ టీజీ వెంకటేష్‌తో పాటు టిజి. భరత్ పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్య ఆర్గనైజేషన్లన్నీ ఒకే తాటిపైకి వచ్చి యూనిటీగా ఉండాలని చెప్పారు. అప్పుడే ప్రభుత్వాలు కూడా ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇస్తాయన్నారు. ఇక ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి తరుపున కూడా కృషి చేశామన్నారు. కొత్త కార్యవర్గం బాగా పని చేయాలని.. ఎన్ఆర్ఐవిఎతో కలిసి పనిచేసేందుకు ప్లాన్ చేయాలన్నారు. కర్నూల్లో నిర్వహించిన కార్తీక వనభోజనం, ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో అన్ని ఆర్గనైజేషన్లు కలిసి పాల్గొని విజయవంతం చేశాయని తెలిపారు. అందుకే ఆర్యవైశ్య ఆర్గనైజేషన్లన్నీ ఒకేగొడుగు కిందకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ప్రెసిడెంట్ రామకృష్ణ, నేషనల్ కో ఆర్డినేటర్ ఇల్లూరు లక్ష్మయ్య, దక్షిణ విభాగం ప్రెసిడెంట్ సుబ్బరాజ, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మైత్రి హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్ లో ఆదివారం మైత్రి హాస్పిటల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ పార్టనర్ కృష్ణయ్య మాట్లాడుతూ పేదలకు తక్కువ ఖర్చులో వైద్యం అందించడానికి ఈ హాస్పిటల్‌ను ప్రారంభించామన్నారు. ఆర్థో, న్యూరో, జనరల్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీ, గ్యాస్ట్రో వైద్య సేవలు అందుబాటులో ఉన్నయన్నారు. ఐసియూ, వెంటిలేటర్ సౌకర్యం ఉందన్నారు. త్వరలో ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా అందుబాటులోకి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థో పెడిషియన్ డాక్టర్ శ్రీకర్, డెంటిస్ట్ డాక్టర్ రాధ, జనరల్ సర్జన్ డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ వినోద్ కుమార్, డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ భరత్ పాల్గొన్నారు.

మద్దికెర గ్రామంలో 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి-మద్దికెర

మద్దికెర ఎస్‌సి కాలనీలో ఆదివారం పత్తికొండ ఇంచార్జ్ కెఇ. శ్యాంబాబు ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రాజన్న యాదవ్, తెలుగుదేశం జిల్లా పార్లమెంట్ కార్యదర్శి ధనంజయుడు యాదవ్, టిడిపి నాయకులు రాఘవేంద్ర, రామాంజనేయులు, వీరోబ , కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతన్నను ఉసూరు మనిపిస్తున్న మాండూస్ తుఫాన్

నష్టాలు మిగిల్చిన మిర్చి,పత్తి,వరి పంటలు

ప్రజాశక్తి-సి బెళగల్



మండలంలో ముసురు మబ్బులు రైతున్నను ఉసూరుమనిపిస్తున్నాయి. మండూస్ తుఫాన్ దాటికి మూడురోజులుగా చిరుజల్లులు కురుస్తూ అటు పంటలకు నష్టం కలిగించాయి. చల్లని గాలులకు ముసలి, ముతక, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. రైతున్న వేసిన పత్తి పంటలకు ఇప్పటివరకు నకిలీ విత్తనాలు, ఆపై తెగుళ్ల తీవ్ర నష్టాలను మిగిల్చాయి. అదే బాటలో ఈ మండూస్ తుఫాన్ ప్రభావంతో చేతికందివచ్చిన వరి, మిర్చి పంటలు పంటలను కోతలు కోసిన రైతులు ఆరబోతలకు వాతావరణం అనుకూలించక పడరాని పాట్లు పడుతున్నారు. మరీ కొందరు రైతులు నదీతీరం వెంట వరి పంటలు సాగు చేయగా కూలీలకు వ్యయప్రయాసాలు కోర్చి పొలంలో నుండి ఎగువకు చేరవేసేందుకు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా దర్శనమిస్తున్నాయి. వరిసాగుకు ఎకరాకు రూ.30 నుండి రూ.35 వేలు ఖర్చు పెట్టారు. మిర్చికి ఎకరాకు లక్ష పెట్టుబడి, పత్తికి ఎకరంకు రూ.40 నుండి 50 వేలు పెట్టారు. ఇలా ఆరుగాలాలు కష్టించి వ్యవసాయం తప్ప మరే వృత్తిని ఎరుగని రైత్తన్నలకు గడ్డ పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వాలు మాత్రం గిట్టుబాటు ధరలపై, అకాల ప్రభావంతో అపార నష్టాలపై కనీసం శ్రద్ధచూపకపోవడం శోచనీయం అంటూ రైతన్నలు తీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

60 మంది గురువులకు సన్మానం

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల1971 నుండి 2022 వరకు 51 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ కోర్‌టీమ్, గ్రూప్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు సహకారంతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. నాగేశ్వర రామారావు అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎస్‌టి జోసెఫ్ స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత జెండమాన్ ఇస్మాయిల్ రచించిన మనసారా శతక పుస్తకావిష్కరణ చేశారు. పుచ్చకాయల మాడ గ్రామానికి చెందిన చింతగింజల నాగేశ్వరావు, లక్ష రూపాయలు కళాశాల అభివృద్ధి కోసం కళాశాల ప్రిన్సిపల్‌కు చెక్కును అందజేశారు. 1971-2022 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అధ్యాపకులు , విద్యార్థులు

సమిష్టి కృషితో రోడ్డు ప్రమాదాలు నియంత్రణ : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని, జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు తీసుకున్న చర్యల వివరాలను ఆదివారం ఎస్‌పి విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 474 కేసులు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 2,087 కేసులు, మైనర్ల పై 52 కేసులు, ఒన్‌వేలో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 147 కేసులు, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారి పై 168 కేసులు, సిగ్నల్ జంపింగ్ పై 1 కేసు, ఎలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారి పై 3,033 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, తదితర వాహన చోదకుల పై 44 కేసులు నమోదు చేశామన్నారు. అతి వేగంతో వెళ్లి న వాహనాల పై 676 కేసులు, ఓవర్ లోడ్ తో వెళ్ళిన వాహనాల పై మోటారు వాహనాల చట్టం కింద 101 కేసులు, ట్రిబుల్ రైడింగ్ పై 415 కేసులు, రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాల పై 229 కేసులు, రాంగ్ పార్కింగ్ చేసిన త్రీ వీలర్ , ఫోర్ వీలర్ వాహనాల పై 165 కేసులు, నంబర్ ప్లేట్ లేని వాహనాల పై 174 కేసులు, డ్రంకెన్ డ్రైవ్ పై 1 కేసు నమోదు చేశామన్నారు. మొత్తం 5 లక్షల 45 వేల ఈ -చలనాలు పెండింగ్ లో ఉన్నాయని ఈ వారంలో 10,519 ఈ- చలనాల రూపంలో రూ. 23.56 లక్షలు రికవరీ చేశామన్నారు. జిల్లా మొత్తంలో 34 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా , రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100 కు సమాచారం చేరవేయాలని జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులకు పలు ఆదేశా లను జారీ చేశారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ , స్పీడ్ బ్రేకర్లు సూచించేలా వంద మీటర్ల దూరం నుండే హెచ్చరికల బోర్డులు ఉండాలన్నారు.జాతీయ రహదారులపై స్పీడ్ గన్స్ తో వేగ నియంత్రణకు కృషి చేయాలన్నారు. డ్రంకన్ అండ్ డ్రైవ్ , మైనర్ డ్రైవింగ్ లపై ప్రధానంగా దృష్టి సారించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



నెల్లూరులో రహీనాను అభినందిస్తున్న పర్యాటక శాఖ మంత్రి ఆకె.రోజా

జాతీయ సైన్స్ కాంగ్రెస్‌కు జిల్లా ఎంపిక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలకు కర్నూలు జిల్లాలోని పెద్ద హరివనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని కె.రహీనా ప్రాజెక్టు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి వెల్లడించారు. ఆదివారం నెల్లూరు జిల్లాలోని గూడూరు ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలో భాగంగా 17 ప్రాజెక్టులను జాతీయస్థాయికి ఎంపిక చేశారు. ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె. రోజా మెమొంటో ప్రశంసా పత్రం ఇచ్చి అభినందించారు. కె. రహీనా తయారు చేసిన వర్టికల్ కర్వడ్ బ్లేడ్ల ద్వారా విద్యుత్ ఉత్పాదన అనే ప్రాజెక్టు ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి సైన్స్ ఆఫీసర్ రంగమ్మను అభినందించారు.



అబాకస్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులతో నిర్వహకులు

అబాకస్ పోటీల్లో సత్తా చాటిన రైమ్స్ అకాడమి విద్యార్థులు

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

అబాకస్ పోటీల్లో ఎన్ఆర్ పేట ఎ క్యాంపులోని రైమ్స్ యుసిమాస్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్నల్ అర్థమాటిక్ కాంపిటీషన్ లో పాల్గొన్న విద్యార్థులు వివిధ విభాగాలలో కేవలం 3 నిమిషాలలో 200 ల లెక్కలు చేసి ప్రతిభను కనబరచి బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరగోపాల్ విచ్చేసి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యుసిమాస్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎన్.సురేష్, శ్రీకాంత్, రమా పాల్గొన్నారు. రైమ్స్ అకాడమి డైరెక్టర్ రూపా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్య పెంచాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆలూరు

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్యాను పెంచాలని ఆదివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్యను పెంచి, అభ్యర్థుల వయోపరిమితిని, పరీక్ష గడువుని పెంచాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం 6700 ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ ప్రకారం మూడు సంవత్సరాలకు 20,100 పోస్టులను విడుదల చేయాలని అన్నారు. పరీక్ష సమయాన్ని కనీసం 3నెలలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు అందరూ ఏకమై ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, పోతురాజు, మండల ఉపాధ్యక్షులు వీరస్వామి,రవి, మండల సహాయ కార్యదర్శులు గిరిమూర్తి,ధనుంజయ్, మండల నాయకులు బీరప్ప,విరూపాక్షి,నరసింహ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

జాతీయ స్థాయిలో విద్యార్థిని అపర్ణ ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని అపర్ణ జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీల్లో ప్రతిభ చాటి వెండి పతకం కైవసం చేసుకుందని చైర్మన్ విట్టా సతీష్, కరస్పాండ్ దైవాదినం రెడ్డి తెలిపారు. ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడారు. ఆదోని ఆర్ట్స్ కళాశాలలో బీయస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న అపర్ణ ఈనెల 5 నుండి 9 వరకు పాట్నాలో జరిగిన జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో క్రీడలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ప్రతిభ చాటిన క్రీడాకారిణి అపర్ణను, తర్ఫీదును ఇచ్చిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కంబి రెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సభ్యులు, కళాశాల ప్రిన్సి పల్ మురళీ మోహన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఎర్రిస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.



పథకాలతో అపర్ణ

ఎంబిబిఎస్ పూర్తి అయ్యేవరకు సహకరిస్తాం

- జనసేన ఆలూరి ఇంచార్జి వెంకప్ప

ప్రజాశక్తి- దేవనకొండ

మండల కేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన హరిజన లాలప్ప అనే ఎంబీబీఎస్ విద్యార్థి చదువు పూర్తయ్యేంత వరకు ఆర్థికంగా తాను సహకారం అందిస్తానని ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. ఆదివారం ఆ విద్యార్థి కుటుంబాన్ని ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాము ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని మొదటి సంవత్సరానికి రూ. 75000 విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. సహచరులు, స్నేహితుల సహాయంతో చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు చేయూత అందిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులు పెళ్లిళ్లు, గుడి, భజన పక్కన పెట్టి మానవత రాజకీయాలు ప్రారంభించాలని హితువు కోరారు. రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతుగా విద్య, వైద్య పరంగా ఆదుకుంటానన్నారు.



ఎంబిబిఎస్ విద్యార్థితో తెర్నేకల్లు వెంకప్ప

ఇంటర్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్‌లో చిన్న తుంబలం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ఇంటర్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్‌లో మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలోని జడ్పి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూల్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ మీట్‌లో చిన్న తుంబలం విద్యార్థినిలు అండర్ 16 విభాగంలో 1600 మీటర్స్ రన్నింగ్‌లో ప్రథమ స్థానంలో కె.లక్ష్మి, 10వ తరగతి ద్వితీయ స్థానంలో యాసిన్, 9వ తరగతి విద్యార్థులు గెలుపొందారు. ఈ మేరకు గెలుపొందిన విద్యార్థులకు ఇంటర్ డిస్టిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రధానం చేశారని, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు చామంతి చెప్పారు. గెలుపొందిన విద్యార్థినీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



అభివృద్ధికి ఆమడ దూరంలో సంత మార్కెట్

ఇబ్బందుల్లో వ్యాపారస్తులు,

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద సంత మార్కెట్లో కనీస సౌకర్యాలు లేక వ్యాపారస్తులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేజర్ గ్రామ పంచాయతీకి లక్షల ఆదాయం వచ్చిన అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఎండాకాలంలో అయితే ఎండలోనే సంత చేయాల్సి వస్తుంది. వర్షాకాలంలో అయితే మరింత వర్ణనాతీతం. పైన వర్షం.. కింద బురద.. ఇందులోనే సంత చేయవలసిన పరిస్థితి. దీనిని ఎవరు పట్టించుకోరా ఇంతేనా అని ప్రశ్నిస్తున్నారు.



బురదగా మారిన సంత మార్కెట్

లక్షల్లో ఆదాయం

సంత మార్కెట్ వల్ల మేజర్ గ్రామ పంచాయతీకి లక్షల్లో ఆదాయం వస్తుంది. సుమారు ఇక్కడ ప్రతిరోజు 20, 30 మంది కాయగూరల వ్యాపారస్తులు వ్యాపారం చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నారు. ప్రతిరోజు ఒక్కో అంగడికి ఇంత అని గ్రామపంచాయతీ కాంట్రాక్టర్కు పైకము చెల్లించుకోవాల్సి ఉంటుంది. లోకల్ రైతుల నుంచి కొనుగోలు చేసిన కూరగాయలకు సంచికి పది రూపాయలు ఈ విధంగా బయటి నుంచి వచ్చిన లారీకి ఇంత అని రకరకాలుగా వసూలు చేస్తున్న ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించడంలో గ్రామపంచాయతీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వ్యాపారస్తులు మండిపడుతున్నారు. మార్కెట్ నిండా ఊరు పశువులు దర్శనమిస్తున్నాయి. సంబంధిత పంచాయతీ అధికారులు మార్కెట్లోకి పశువులు రాకుండా రక్షణ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

షెడ్లు ఏర్పాటు చేయాలి

కాయగూరల మార్కెట్లో షెడ్లు లేక వర్షాకాలంలో వ్యాపారస్తులతో పాటు కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి ఏర్పడింది. వర్షం వచ్చిన వర్షంలోనే కాయగూరలను కొనుగోలు చేయక తప్పడం లేదు. మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం సంత మార్కెట్ ఆవరణంలోనే ఉంది. ఇక్కడ సంతమార్కెట్ ఏర్పాటై దాదాపు 50 సంవత్సరాలు అవుతుంది గ్రామ పంచాయతీ వ్యవస్థ వచ్చినప్పటి నుండి ఏ ఒక్క సంవత్సరం కూడా సంత మార్కెట్ కి నిధులు కేటాయించి ఒక్కో వ్యాపారస్తుడు కి ఒక్కో షెడ్ ఏర్పాటు చేయడంతోపాటు కొనుగోలుదారులకు సైతం రేకులతో పైకప్పు ఏర్పాటు చేయాలనే ఆలోచన రాకపోవడం దురదృష్టకరమని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఎక్కడికైనా జిల్లా అధికారులు స్పందించి హొళగుంద సంత మార్కెట్ పై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా పంచాయతీ అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

కష్టపడ్డ వారికి సముచిత స్థానం

- ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి
- అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం

పార్టీలో కష్టపడ్డవారికి సముచిత స్థానం కల్పిస్తామని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఒకటైన శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకరోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారందరికీ సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉరుకుంద ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నాగరాజు గౌడ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. అలాగే మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడబూరు, కోస్గి, మంత్రాలయం కౌతాళం మండలాల్లో అన్ని వర్గ ప్రజలకు ఈ పాలకమండలిలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పాలకమండలి అధ్యక్షులు, సభ్యులు దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆంధ్ర రాష్ట్ర నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు రావడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలక మండల పై ఉందన్నారు. ఈరన్న స్వామికి సేవలు చేస్తూనే, భక్తులకు మంచి సౌకర్యాలు కల్పించాలని పలువురు వక్తలు కోరారు. అధ్యక్షులుగా కావడం అదృష్టంగా భావించి పుణ్యక్షేత్రానికి మంచి పేరు తీసుకోరావాలని కోరారు. అంతకుముందే దేవాలయంలో పూజలు నిర్వహించి, సభ్యులతో సహాయ కమిషనర్ వాణి, ప్రేక్షకులు వెంకటేష్ మల్లికార్జున సిబ్బంది ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి

ఈరన్న స్వామి ఆశీస్సులతో నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలుస్తా

శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి ఆశీస్సులతో నాలుగోసారి కూడా ఎమ్మెల్యేగా గెలుస్తానని వై బాల నాగిరెడ్డి భీమా వ్యక్తం చేశారు. తమ కుటుంబమంతా ప్రజాసేవకే అంకితం అయ్యామని, మంత్రాలయం నియోజకవర్గం ప్రజలు చూపుతున్న ఆధార అభిమానం ఎప్పుడు మరువలేమ న్నారు. ప్రజల అభిమానం ఉన్నంతవరకు ఎవరు ఓడించలే రని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ఒక కర్మ, ఆయనతో కరువు కాటకాలు వెంటనే ఉంటాయన్నారు. ఈ పార్టీ నాయకులు గతంలో రైతులకు ఇచ్చిన హామీ రుణమాఫీ చేయలేక రైతులకు మోసం చేశారన్నారు.

ప్రజలు మెచ్చేలా సేవలు అందిస్తాం : నాగరాజు గౌడ్

పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రజలు మెచ్చేలా సేవలు అందిస్తామని నూతనంగా ఎన్నికైన మండలి అధ్యక్షులు నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. రాంపురం రెడ్డి సోదరులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. వారి కుటుంబానికి రుణపడి ఉంటాను అన్నారు. ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, వై సీతారాం రెడ్డి ధరణి రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మండల నాయకుల సహకారంతో ఈ అవకాశం వచ్చిందన్నారు. వారి సహకారంతో దేవాలయ అధికారుల కలిసి పుణ్యక్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం బాలనాగిరెడ్డి కువై ప్రదీప్ రెడ్డికు గజమాలతో సన్మానించారు. నియోజకవర్గంలోని నలుమూలల నుండి వచ్చిన పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, మురళి రెడ్డి, వీర సేన రెడ్డి, వీరభద్ర గౌడ్, ఏకం రెడ్డి, ఎంపీపీ అమ్రేష్, జడ్పిటిసి రాధా ప్రియదర్శిని, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, నాయకులు చెన్నప్ప, బసవ ప్రభు, సుబ్బరాజు, రామన్న గౌడ్, శేషారావు, మరి గౌడ్, మంత్రాలయం కోసి పెద్దకడ బూరు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేదవతి ద్వారా ఆస్పరి మండలానికి సాగు, తాగు నీరు అందించాలి : ఆర్‌సిసి

ప్రజాశక్తి - ఆలూరు

వేదవతి ప్రాజెక్టును 8 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నిర్మించి, ఆస్పరి మండలాన్ని సాగు, తాగు నీరు అందించాలని రాయలసీమ కో-ఆర్డినేషన్ కమిటీ నాయకులు ప్రకాష్, ప్రతాప్, రవివర్మ కోరారు. ఆదివారం ఆలూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఆస్పరి మండలానికి సాగు, తాగు నీరు అందించాలని కోరుతూ ఈ నెల 13న నిర్వహించే వేదవతి ప్రాజెక్టు సాధన అవగాహన, ప్రచార యాత్రను అన్ని వర్గాలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ పశ్చిమ ప్రాంతంలో కరువు వలస నివారణకు నగరడోన,వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేసి,పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వేదవతి రిజర్వాయర్ ను 8 టీఎంసీలతో నిర్మించి జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపిఆర్ సిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహయ్య మాట్లాడుతూ ఆస్పరి మండలాన్ని ఆయకట్టు మండలంగా గుర్తిస్తే సుమారు 60,000 ఎకరాలు సాగులోకి వస్తాయని 20,000 కుటుంబాలకు, 40 గ్రామాలకు సాగు, తాగునీరు అందుతాయని చెప్పారు. ఈ నెల13 న ఉదయం 9 గంటలకు ఆలూరు అంబేద్కర్ సర్కిల్ నుండి బైక్ యాత్ర ప్రారంభమై మొలగవల్లి, కొట్టాల, జోహారపురం, ఆస్పరి, చిగిలి, బినిగేరి, విరుపాపురం మీదుగా ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగి అక్కడ వినతి పత్రం అందజేయడంతో ముగుస్తుందన్నారు. ఆర్‌సిసి ఆధ్వర్యంలో చేపట్టే బైక్ యాత్రకు పార్టీలకు అతీతంగా ప్రజలు, విద్యార్థులు, మహిళలు మేధావులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని పేర్కొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఆర్ సిసి నాయకులు

ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళనకు సిద్ధం కావాలి : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. ఆదివారం పట్టణంలో కార్వాన్ పేట్, ప్రకాష్ నగర్, న్యూ గాంధీనగర్ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలలో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి సర్కారుకు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పి టిడిపిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం నాయకులు మా బాష, మాజీ కౌన్సిలర్ రంగన్న, నాగప్ప, డీకే జగదీష్, ఈరన్న, నారాయణ, మహానంది, చాగి మల్లికార్జున్ రెడ్డి, మల్లికార్జున, వీరేష్, నాగేందర్ రెడ్డి, శివ శంకర్, శాంతి, రామంజి, తేజ, బాబు నాయుడు బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, జయరాం, గోనబావి గోపాల్, వెంకటేష్ పాల్గొన్నారు. **కోసిగి రూరల్** : రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టిడిపి మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ పాలకుర్తి తిక్క రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కోసిగి మండలంలోని దుద్ది గ్రామంలో క్లస్టర్ ఇన్ చార్జ్, మండల కన్వీనర్ జ్ఞానేష్ అధ్వర్యంలో ఇదేంకర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తెలుగు యువత జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, చిన్న భూంపల్లి నరసింహులు, సర్పంచ్ హనుమంతు, ఈశ్వర్,జోజీ, రమేష్, తలారి హనుమంతు, కర్రప్ప,మల్లేష్,దోడ్డి రంగారెడ్డి, నర్సిరెడ్డి,ఐ టిడిపి బృందం చిన్న భూంపల్లి నీలకంఠ, కోసిగి హనుమంతు పాల్గొన్నారు. **మంత్రాలయం** : మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంద్రాల నరసింహులు వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర ధరలతో ప్రజలపై భారం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జిగ చంద్రప్ప, మజ్జిగ బజ్జప్ప, వెంకటరాముడు, జట్టి వీరేష్, చిదానంద,పుండుకూర రామాంజనేయులు పాల్గొన్నారు.



దుద్దిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు

ఎమ్మెల్యేను కలిసిన ఎజిపి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని చిన్నతుంబలం గ్రామానికి చెందిన న్యాయవాది ఎస్.అంజినప్ప ఇటీవల ఏజీపీగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం నాడు రాంపురం గ్రామంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని అంజినప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చిన్నతుంబలం వైసిపి నాయకులు మహాదేవ, బోయ కడుబూరి, ఎస్ యోహన్, మత్తయ్య, మారన్న,బసల దొడ్డి హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను సైతం వదలని వైసిపి నాయకులు : టిడిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు/ రూరల్

అధికార వైసిపి నాయకులు ప్రజలకు రక్షణ కల్పించి ప్రజల మాన, ప్రాణాలకు అండగా నిలిచే పోలీసు డిపార్మెంట్‌ను సైతం వేధిస్తూ వారి ప్రాణాలను సైతం హరించే విధంగా సైకో పాలన నిర్వహిస్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణ టిడిపి కార్యాలయంలో ఎమ్మిగనూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు కురువ అయ్యలప్ప మాట్లాడారు. హోమ్ గార్డు కురువ చెన్నప్ప చెన్నాపురం గ్రామంలో తనకు సంభందించిన పొలానికి వివాదాన్ని అధికార వైసిపి ఎమ్మెల్యే అల్లుడు అయినా బనవాసి బసిరెడ్డి ద్వారా కురువ చెన్నప్పకు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కోట్ల సుజాతమ్మ

హాలహర్వి : మండలంలోని పచ్చారపల్లి గ్రామం భగత్ సింగ్ యూత్ నాయకులు జనార్దన్ గారి వివాహానికి టిడిపి ఇంఛార్జి కోట్ల సుజాతమ్మ ఆదివారం హాజరయ్యారై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట మాజీ టిడిపి ఇంఛార్జి బీ వీరభద్ర గౌడ్, ఆలూరు వైసీపీ ఇంఛార్జి గుమ్మానూర్ నారాయణా స్వామి, దేవరగట్టు ఆలయ చైర్మన్ గూమ్మనూరు శ్రీనివాసు లు, వైసీపీ మండల కన్వీనర్ బీమప్ప చౌదరి, టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, జెడ్పీటీసీ లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

- గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

అన్ని దానములలోకెల్లా పవిత్రమైనది ఒక అన్నదానమేనని వైసీపీ మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ అన్నారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలోని నారాయణపేటలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ కమిటీ పెద్దలు సూచన మేరకు గుమ్మనూరు నారాయణ అన్నదాన కార్యక్రమమునకు రూ.10 వేలు విరాళం అందజేశారు. గత శుక్రవారం రోజున కనకదుర్గమ్మ దేవాలయ అభివృద్ధి పనులకు ఒక లక్ష విరాళముగా అందజేశారు. ఆర్.బి.కె. అడ్వైజర్ కమలమ్మ, బాలాజీ, శ్రీధర్ పాల్గొన్నారు.

మెగా ఆయుర్వేద క్యాంప్‌కు అపూర్వ స్పందన

ప్రజాశక్తి - ఆదోని

లయన్స్ క్లబ్, చిన్మయ మిషన్ సినర్జీ న్యాచురల్ వారి సహకారంతో పట్టణంలోని చిన్మయ మిషన్ ఆవరణంలో ఆదివారం నిర్వహించిన మెగా ఆయుర్వేద క్యాంప్‌కు అపూర్వ స్పందన లభించిందని లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. రక్త, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. లయన్స్ క్లబ్ ఛైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షుడు ధర్మా రెడ్డి, ఈసీ మెంబర్ ఓం ప్రకాష్, నీల మోహన్, గోవిందరావు, సినర్జీ న్యాచురల్స్ సభ్యులు శ్రీనివాసమూర్తి, సుధా రాణి, అశుతోష్, చిన్మయ మిషన్ సెక్రటరీ రఘు నాథ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కవిత పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.A. No. 160/2020 in O.S.No. 922/2020

బి. శ్రీనివాసులు ...వాది/అర్జీదారు
ఎదురి
వి. మల్లేశ్వరమ్మ@మల్లేశ్వరి
పోతివారసులు వి. ఉదయ్ వగైరా
...ప్రతివాది/రెస్పాండెంటు

"2"వ రెస్పాండెంటు(ప్రతివాది)కి ఆర్డర్ 38 రూలు 5 ప్రకారం నోటీసులు

2) వి. దేవన్య కుమారి@దేవి, తండ్రి కె. రాఘవేంద్రనాయుడు, వయస్సు 21 సం॥లు ఇంటి నెం. 50-753/8, సుంకులమ్మ గుడి ప్రక్కన, ఠాగూర్ నగర్, కర్నూలు సిటీ.

పై నంబరు దావాలో వాది, లేట్ వి. మల్లేశ్వరమ్మ@మల్లేశ్వరి తమకు ఆస్తిపైన దావా మొత్తము వగైరాలు రాగోరి దావా దాఖలు చేస్తూ ప్రతివాదుల స్వాధీనంలో ఉండే లేట్ వి. మల్లేశ్వరమ్మ@మల్లేశ్వరి షెడ్యూలు ఆస్తిని దావా బాకీకి పూచీగా హోల్‌జప్తి కోరి (అటాచ్‌మెంట్ బిఫోర్ జడ్జిమెంట్) అర్జీదాఖలు చేసినాడు. ఇందులో "2" రెస్పాండెంటు ("2"వ ప్రతివాది) అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 14-12-2022 వ తేదీ పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు : లేట్ వి. మల్లేశ్వరమ్మ@మల్లేశ్వరి తమకు E.L. Salary అమౌంట్ రూ. 2,50,000/- ఈ మొత్తము ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, కె.సి. కెనాల్ డివిజన్, శ్రీరామ టాకీస్ దగ్గర, నంద్యాల. కర్నూలు జిల్లాలో ఉన్నది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
పి. సువర్ణారెడ్డి
అర్జీదారు/వాదిపరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ఆదోని
O.S.No.53/2022

Between:
జల్లయ్యగారి హనుమంతు,
S/o జల్లయ్యగారి గంగయ్య,
R/o చింతకుంట గ్రామం,
కోసిగి మండలం, కర్నూలు జిల్లా. ...వాది
V/s.
ఆర్. ప్రకాష్ బాబు, S/o లేట్ ఆర్. థామస్ ... ప్రతివాది

To
ప్రతివాదికి దావా సమను

ఆర్. ప్రకాష్ బాబు, S/o లేట్ ఆర్. థామస్, గవర్నమెంటు ఇంగ్లీష్ టీచర్, R/o రామదుర్గం గ్రామం, చిప్పగిరి మండలం, కర్నూలు జిల్లా. ప్రస్తుతం పని చేయునది కన్నడ హైస్కూల్, ఉప్పరహాళ్ గ్రామం, కౌతాళం మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన నీపై ఆరు ప్రామిసరీ నోట్లకు సంబంధించిన బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి వున్నారు. పై కోర్టు నుండి మీకు చాలా సార్లు కోర్టు దావా సమన్లు పంపినను నీవు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలుపుతున్నాము. సదరు దావా వాయిదా తేది : 28-12-2022న వున్నది. ఉదయం 10.30 గంటలు పై కోర్టునందు నీవుగాని, నీ తరపున న్యాయవాది ద్వారాగాని హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియజేసుకొనవచ్చును. నీవు వాయిదాకు హాజరు కాని యెడల పై కోర్టు వారు సదరు దావాను నీ పరోక్షమున వాది పరముగా తీర్మానించడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఆర్డరు మేరకు//
వాయిదా తేది : 28-12-2022
శ్రీ కె. అబ్దుల్ రహీమ్ అన్సారీ,
వాది తరపు వకీలు, ఆదోని.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.S.No.909/2019 in O.S.No.656/2019

వై.రాంబాబు. ...వాది/అర్జీదారు
(ఎదురి)
షేక్.చాంద్ బాషా వగైరా. ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు (ప్రతివాది) కి నోటీసు

2) పి.లేపాక్షిరెడ్డి తండ్రి పి.వీరారెడ్డి, ఇంటి నెం.2-40, పార్లపల్లి గ్రామం, ఎమ్మిగనూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తిలో తన హక్కును నిర్ధారించమని మరియు షెడ్యూలు ఆస్తిలో ప్రతివాదులు (రెస్పాండెంట్లు) గాని, వారి తరుపున మనుషులు గానీ ప్రవేశించకుండా వాది యొక్క హక్కును నిర్ధారించమని కోరుతూ దావా దాఖలు చేస్తూ, దావాలో ఇంటీరిమ్ ఇంజంక్షన్ కోరి అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 2వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 15-12-2022వ తేదీ పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు : Plot No.20.Situated in Syno. 128/1, 128/3, 340 in sri satya sai Nagar with L.P. No. 452/84, for on extent of 501.33 sq.yards situated with in the village limits of kallur and with in the sub-Regn of kallur in kurnool dist. Boundee by
East : Plots belong to L.P.No.78/82
West : 60 feet Road .
North : Plot No. 19,
South : Kurnool to Ulachala rood,
Market value : Rs.26,06,916/-

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వాయిదా తేది : 15-12-2022
డి.భాస్కర్ రెడ్డి,
డి.సత్యనారాయణ రెడ్డి,
జి.నరేష్ గౌడ్
అర్జీదారు/వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : ఆదోని
S.O.P. No. 14/2022

Between
జి. ఆదిలక్ష్మీ
Wife of లేట్ జి. ప్రసాద్,
R/o. H.No. 4/70-15,
B.C. కాలనీ, చిగిలి గ్రామం,
ఆస్పరి మండలం, కర్నూలు జిల్లా ... పిటీషనర్
V/s.
To Whomsoever it may concern ... రెస్పాండెంట్

To
జనరల్ నోటీస్ టు పబ్లిక్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా, పై తెలిపిన పిటీషనర్‌కు భర్త అయిన జి.ప్రసాద్ S/o జి.స్వామిదాస్ గారు రైల్వే డిపార్ట్మెంట్ నందు రైల్వే పాయింట్స్ మెన్గా పని చేస్తు తేది : 11-05-2013 నాడు అనారోగ్య కారణంతో మరణించినారు. పిటిషనర్ భర్త జి. ప్రసాద్ మరణించిన తర్వాత వీరి కుమారుడైన జి. దినేష్ కుమార్ సదరు రైల్వే డిపార్ట్మెంట్ నందు కరుణ్య నియామకం క్రింద కలసి హెల్పర్గా ఉద్యోగం పొందినాడు, ఎంప్లాయి ఐ.డి. నెం.24511160525, ఇతనికి వివాహం కాలేదు. జి. దినేష్ కుమార్ తేది: 11-06-2020న మరణించినాడు. పిటిషనర్ జి. ఆదిలక్ష్మీ చనిపోయిన తన కుమారుడు జి. దినేష్ కుమార్ యొక్క డెత్ బెనిఫిట్ అమౌంట్ పై తెలిపిన రూ.1,41,115/-లు ది సీనియర్ రీజినల్ పర్సనల్ ఆఫీసర్, సౌత్ సెంట్రల్ రైల్వే, గుంతకల్ వారి నుండి పొందుటకు వారసురాలిగా పై కోర్టులో సక్సెషన్ సర్టిఫికెట్ (Succession Certificate) కొరకు అర్జీ దాఖలు చేసినారు. కావున, ఎవ్వరికైన ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు ముందు తేది : 19-12-2022 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వంతంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపవచ్చును. ఎవ్వరూ హాజరు కాని యెడల పై కోర్టు వారు పిటీషనర్ పరముగా పై కేసును తీర్మానము చేయుదురు.

SCHEDULE
Death Benefits of the deceased G. Dinesh Kumar, Rs.1,41,115/- from the Senior Divisional Personal Officer, South Central Railway, Guntakal.

//కోర్టు వారి ఆర్డరు మేరకు//
వాయిదా తేది : 19-12-2022
శ్రీ బి. నెట్టేకంటయ్య,
పిటీషనర్ తరపు వకీలు, ఆదోని - 518301.

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 922/2020

బి. శ్రీనివాసులు ...వాది
ఎదురి
వి. మల్లేశ్వరమ్మ@మల్లేశ్వరి
పోతివారసులు వి. ఉదయ్ వగైరా ...ప్రతివాది

"2"వ ప్రతివాది దావా సమన్లు

2) వి. దేవన్య కుమారి@దేవి, తండ్రి కె. రాఘవేంద్రనాయుడు, వయస్సు 21 సం॥లు ఇంటి నెం. 50-753/8, సుంకులమ్మ గుడి ప్రక్కన, ఠాగూర్ నగర్, కర్నూలు సిటీ.

పై నంబరు దావాలో వాది, లేట్ వి. మల్లేశ్వరమ్మ@మల్లేశ్వరి తమకు ప్రతివాదుల స్వాధీనంలో ఉండే ఆస్తిపైన దావా మొత్తము రూ. 2,50,000/-లు ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినాడు. ఇందులో "2"వ ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 14-12-2022 వ తేదీ పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
పి. సువర్ణారెడ్డి
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
M.V.O.P. No. 40/2022

బోయ.ప్రమీలమ్మ వగైరా ...అర్జీదారు
(ఎదురి)
ఇ. క్రిష్ణవేణి వగైరా ... రెస్పాండెంటు

"2"వ రెస్పాండెంటుకు నోటీసులు

2) ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, Rep by డివిజనల్ మేనేజర్, కర్నూలు.

పై నంబరు M.V.O.P. లో బోయ శ్రీనివాసులు రోడ్డు ప్రమాదములో చనిపోయి నందున అతనికి నష్ట పరిహారం రూ. 10,00,000/-లు ఇందుపైన ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారం వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో "2"వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 23-12-2022వ తేదీ పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
ఎ. శ్రీనివాస భట్
అర్జీదారు అడ్వకేటు, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No.656/2019

వై.రాంబాబు. ...వాది
(ఎదురి)
షేక్.చాంద్ బాషా వగైరా.
...ప్రతివాదులు

2వ ప్రతివాది కి దావా సమన్లు

2) పి.లేపాక్షిరెడ్డి తండ్రి పి.వీరారెడ్డి, ఇంటి నెం.2-40, పార్లపల్లి గ్రామం, ఎమ్మిగనూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది, ప్లెయింట్ షెడ్యూలు దాఖలా ఆస్తిపైన తన హక్కును నిర్ధారించమని మరియు 2వ ప్రతివాది గాని, వారి తరపున మనషులు గానీ, దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా మరియు వాది యొక్క శాంతిని భంగపరచకుండా కాన్సిక్యూషనల్ ఇన్‌జంక్షన్ ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 15-12-2022వ తేదిన పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వాయిదా తేది : 15-12-2022
డి.భాస్కర్ రెడ్డి,
డి.సత్యనారాయణ రెడ్డి,
జి.నరేష్ గౌడ్
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
M.V.O.P.No.292/2020

సొట్ట ఎల్లేశ్వరి ...అర్జీదారు
(ఎదురి)
ఎ.మధు సుధాకర్ నాయుడు వగైరా. ...రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసులు

3) అన్వర్ హుస్సేన్ తండ్రి హుస్సేన్ సాహెబ్, బుగ్గానిపల్లె గ్రామము, బేతంచర్ల (మం), కర్నూలు జిల్లా.

పై నెంబరు M.V.O.P లో అర్జీదారు తనకు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయములకు నష్టపరిహారం రూ.2,00,000/-లు, ఇందు పైన ప్రమాదం జరిగిన రోజు నుండి 18% ప్రకారం వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీ దాఖలు చేసినది. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 15-12-2022వ తేదిన పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వాయిదా తేది : 15-12-2022
ఎ.శ్రీనివాసభట్,
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.





విజేతలతో ఆర్‌యూ విసి ఆనంద్ రావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ

నమస్కారం.. మీ ఓటు ఎవరికి..?

- ఎమ్మెల్సీ ఓటర్లకు ఫోన్లు
- నాడి తెలుసుకునేందుకు ప్రధాన పార్టీల ప్రయత్నం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నమస్కాం..ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరు ఎవరికి ఓటు వేయాలను కుంటున్నారు? అంటూ ఎమ్మెల్సీ ఓటర్లకు ఫోన్లు మొదలయ్యాయి ఓటర్ల నాడి తెలుసుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి...

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నాహాలు సాగుతున్నాయి. ఇప్పటికే తొలి దశ, రెండో దశ ఓట్ల నమోదు పూర్తయింది. తొలి దశకు సంబంధించి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా పూర్తయింది. రెండో దశ ఓట్లకు సంబంధించి వెరిఫికేషన్ సాగుతోంది. జిల్లాలో తొలి దశలో పట్టభద్రులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా 66,439 మంది, ఆఫ్‌లైన్ ద్వారా 1,233 మంది మొత్తంగా 67,672 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా 6,566, ఆఫ్‌లైన్ ద్వారా 30 మంది, మొత్తంగా 6,596 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. తొలి దశ డ్రాఫ్ట్ ఓటర్ల ఫోన్ నంబర్లు ఇప్పటికే ప్రధాన పార్టీల వద్దకు చేరాయి. దీంతో ఓటర్ల నాడి తెలుసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అభిప్రాయం పేరుతో ఓటర్ల నుంచి సమాధానాలు తీసుకుంటున్నారు. "నమస్కారం..ఎమ్మెల్సీ



పట్టభద్ర ఎన్నికల్లో మీరు ఏ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అనుకుంటున్నారు. వైసిపి అభ్యర్థికి అయితే 1 నొక్కండి, టిడిపి అభ్యర్థికి అయితే 2 నొక్కండి, ఇతర అభ్యర్థికి అయితే 3 నొక్కండి.." అంటూ ఐవిఆర్ఎస్ ద్వారా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్నారు. వారి నుంచి వచ్చిన సమాధానాలను బట్టి ఓటర్లలో ఎవరికి ఎక్కువ ఆదరణ ఉంది అనే విషయాలను అంచనా వేయనున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ అభ్యర్థులు తమ ప్రచారాన్ని ప్రారంభించారు. పలు సంస్థలకు వెళ్లి పట్టభద్రులను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మరో వైపు టిడిపి, వైసిపి అభ్యర్థులు డిజిటల్ ప్లాట్‌ఫారంను కూడా ప్రచారం కోసం వినియోగిస్తున్నారు. "నేను మీ ఎమ్మెల్సీ అభ్యర్థిని, ఎమ్మెల్సీ పట్టభద్ర ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.." అంటూ ఓటర్ల ఫోన్లకు ఐవిఆర్ఎస్ ద్వారా ఫోన్లు చేయిస్తున్నారు. కస్టమర్ సర్వీసుల తరహాలో అభ్యర్థులు తమ వాయిస్‌ను రికార్డింగ్ చేసి ఫోన్ ద్వారా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అందులోనూ టిడిపి, వైసిపి అభ్యర్థులు పోటీ పడి మరీ ప్రచారాన్ని సాగిస్తున్నారు.

చదరంగం జీవిత పాఠాలు నేర్పుతుంది

- రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆనందరావు
- రాష్ట్రస్థాయి రాపిడ్, బ్లిట్జ్ చెస్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

చదరంగం క్రీడాకారులకి జీవిత పాఠాలు నేర్పుతుందని రాయలసీమ విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆనంద రావు తెలిపారు. ఎపి చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ నిర్వహణలో నంద్యాల రామకృష్ణ పిజి కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రాపిడ్, బ్లిట్జ్ చెస్ ఎంపిక పోటీల విజేతలకు ఆదివారం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆనంద రావు పాల్గొని ట్రోఫీలు అందజేశారు. ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ ఆనంద రావు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపును ఆస్వాదించినట్టుగానే ఓటమిని కూడా క్రీడా స్ఫూర్తితో స్వీకరించి క్రమశిక్షణతో, నిరంతర శ్రమతో శిక్షణ కొనసాగిస్తే భవిష్యత్తులో విజయాలు సాధించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో తరచూ చెస్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయ మన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ అభినందనలు తెలియజేశారు. రాపిడ్ చెస్ పోటీ విజేతలుగా ప్రథమ స్థానంలో పురుషోత్తం (అనంతపురం), ద్వితీయ స్థానం ధరణి శ్రీనివాస్ (తిరుపతి), తృతీయ స్థానం అఫ్రిది (అనంతపురం) బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఎపి చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ ఆర్బిటర్ ఉదయ్ కుమార్, జిల్లా చెస్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనిష్, నిర్వాహకులు సుజాత, ఇమామ్, రాజా చక్రవర్తి పాల్గొన్నారు.



విజేతలతో జెవివి నాయకులు

ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీలక్ష్మి పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని 14 మండలాల నుండి 8, 9, 10 తరగతి కూడిన 39 టీములు జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు హాజరయ్యారు. ఈ పరీక్ష నేడు శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో జరిగింది. చెకుముకి పోటీలో ప్రభుత్వ పాఠశాలల నుండి మొదటి ర్యాంకు నంద్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు లోక్నాథ్ సాహి, మునిస, రాజేశ్వరి, అలాగే ప్రైవేట్ యాజమాన్యాల నుండి మొదటి ర్యాంక్ గురు రాజు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మదన్మోహన్, దస్తగిరి రెడ్డి, అఖిలేశ్వర్‌లు సాధించారు. ద్వితీయ స్థానాలు శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్, వెలుగోడు మోడల్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. సమావేశ ప్రారంభంలో జెవివి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విద్యావంతులైన నేటి సమాజంలో మూఢవిశ్వాసాలు కొనసాగడం విచారకరమన్నారు. ప్రశ్నించే తత్వాన్ని, రుజువర్తనను ప్రజలలో పెంపొందించుటకు గత 32 సంవత్సరాల నుండి జెవివి కృషి చేస్తుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ దృక్పథమే లక్ష్యంగా చెకుముకి టాలెంటు టెస్టులు విధిగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి ప్రసాద్ రుజువర్తన లేనిదే దేన్నీ నమ్మరాదని అన్నారు. శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత, ఎక్స్ జెవివి సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి జనాన్ని జాగతం చేయడంలో జెవివి పాత్రను కొనియాడారు. కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్, గోపాల్, రామరాజు, పునీత్, చిన్నయ్య శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, మూర్తి, సిఐటియు నాయకులు నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి-డోన్

స్థానిక బేతంచెర్ల సర్కిల్లోని లారీ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ దగ్గర ఉన్న సిపిఎం కార్యాలయంలో నేడు పార్టీ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఇసిజి, 2డేకో, షుగర్, బిపి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రజలు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వరిపై 'మాండూస్' దెబ్బ

- తుఫాన్‌తో పొలాల్లో నేలకొరిగిన వరి పంట
- వర్షాలకు కల్లాల్లో తడుస్తున్న ధాన్యం
- ఆందోళనలో రైతులు



బనగానపల్లెలో ఆరబోసిన వడ్లు తడిసిపోకుండా కప్పిన టార్పాలియన్ పట్టాలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మాండూస్ తుఫాన్ దెబ్బకు వరి రైతులు విలవిలలాడుతున్నారు. ప్రస్తుతం వరి పంట కోతలు జరుగుతున్న సమయంలో మాండూస్ తుఫాన్ దెబ్బకు పంట నేలకొరిగి రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. గత మూడు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా ఈదురుగాలులు, అప్పుడప్పుడు భారీ వర్షం కురుస్తుండడంతో చేతికొచ్చిన వరి పంట కోత కోసుకోలేక, కోసిన వరి ధాన్యం కల్లాల్లో ఉండి తడవకుండా పట్టాలు కప్పుకుంటూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బనగానపల్లె మండలంలో ఎస్ఆర్‌బిసి కాల్వ కింద, బోర్లు, బావుల కింద 3600 హెక్టార్లలో వరి పంటను రైతులు సాగు చేశారు. పంట చేతికొచ్చే సమయంలో మాండూస్ తుఫాను రావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. వరి కోసే సమయానికి తుఫాన్ రావడంతో వరి మొత్తం పడిపోయి తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు వాపోతున్నారు ఆరుగాలం కష్టపడి పని చేస్తే నోటికాటి వచ్చిన పంట తుఫాను దెబ్బకు దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం వరి దిగుబడి ఆశాజనకంగా ఉందని రైతులు ఎంతో సంతోషపడ్డారు దిగుబడి బాగుందని ఈ సంవత్సరం అప్పులు తీరుతాయని రైతులు ఆశపడ్డారు రైతుల ఆశలను మాండూస్ తుఫాను అడియాసలు చేసింది. ఇప్పటికే కొందరు రైతులు వరిని కోత కోసి ధాన్యం ఆరబోసుకున్నారు. వర్షానికి వరి ధాన్యం తడిసిపోతుండడంతో రైతులు టార్పాలియన్ పట్టాలు కప్పుకుంటూ కాపాడుకుంటున్నారు. తుఫానుకు గాలికి పొలాల్లో వరి కిందపడి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఈదురు గాలులతో వర్షం.. వణుకుతున్న ప్రజలు

పాములపాడు : మండలంలో గత రెండు రోజుల నుండి ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుంది. మాండూస్ తుఫాన్‌తో పాములపాడు మండలంలో సూర్యుడు కనపడకపోవడంతో చలి గాలులకు ప్రజలు, మరోపక్క వర్షానికి పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గంటకు 14 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తుండడంతో చలికి వృద్ధులు, ప్రజలు బయటికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో చేతికి వచ్చిన పంటలు దెబ్బతినే పరిస్థితి ఉంది. అత్యధికంగా మినుము పంటను సాగు చేశారు. వాతావరణం ఇలాగే ఉంటే మినుము పంట కూడా దెబ్బతినే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

తుఫాన్ దెబ్బకు నేలకొరిగిన వరి పంట

బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు మండలంలో కెసి కెనాల్, తెలుగు గంగ ఆయకట్టు రైతులు దాదాపు 25 వేల ఎకరాలలో ప్రధాన పంటగా వరి సాగు చేశారు.మండలంలో దాదాపు 25 శాతం వరి పంట కోతలు కోశారు. ఇంకా 75 శాతం పంట కోయాల్సి ఉంది. మండలంలోని నారాయణపురం, సంత జూటూరు, పెద్దదేవళాపురం, జీసి పాలెం, లింగాపురం, సింగవరం, రామాపురం, బండి ఆత్మకూరు గ్రామాల్లో వరి పంట కోత దశలో ఉంది.వెంగళ్రెడ్డిపేట, ఈర్నపాడు, కడమల కాలువ, బి.కోడూరు, ఏ కోడూరు గ్రామాల్లో వరి పంట కోతలు పూర్తి అయ్యాయి. ఒక్క వారంలో వరి పంట కోత పూర్తి అవుతుందన్న సమయంలో మాండూస్ తుఫాన్ రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. దిగుబడి ఆశాజనకంగా ఉండి గిట్టుబాటు ధర కూడా ప్రస్తుతం సంతృప్తికరంగా ఉండడంతో రైతుల ఆనందం మాండూస్ తుఫాన్‌తో ఆవిరయింది. ప్రస్తుతం పడుతున్న వర్షానికి గింజలు రాలే అవకాశం ఉందని, దిగుబడి తగ్గే అవకాశం ఉందని



బండిఆత్మకూరు మండలంలో తుఫాన్‌కు పడిపోయిన వరి పైరు

రైతన్నలు చెబుతున్నారు. పడిపోయిన వరి పంటను వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. **అవుకు :** గత రెండు రోజులుగా అవుకు మండలంలో ఎడతెరిపి లేని వర్షం పడుతుండడంతో వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరికొందరు రైతులు పంటను కోసి కుప్పలుగా పోయడంతో ధాన్యం తడిసిపోతుందని ఆందోళనలతో పట్టాలను కప్పారు. వరి, సెనగ, పెసర, కంది తదితర పంటలకు వర్షం వల్ల తీవ్ర నష్టం జరిగిందని రైతులు పేర్కొంటున్నారు.

అత్యధికం బేతంచర్ల 36.8 - అత్యల్పం కొలిమిగుండ్ల 6.2 మి.మీ

నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో మాండూస్ తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వర్షం పడింది. ఆదివారం జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు... జిల్లాలో అత్యధికంగా బేతంచర్ల మండలంలో 36.8 మి.మీ, అత్యల్పంగా కొలిమిగుండ్ల మండలంలో 6.2 మి.మీ నమోదయింది. అలాగే పాములపాడులో 36.2, మహానందిలో 31.8, బండి ఆత్మకూరులో 31.2, పాణ్యంలో 31.2, శ్రీశైలం 31.0, ఆత్మకూరు 29.2, నందికొట్కూరు 28.2, నంద్యాల 28.0, వెలుగోడు 27.2, గడివేముల 27.2, జూపాడుబంగ్లా 25.2, మిడుతూరు 24.2, పగిడ్యాల 24.2, డోన్ 24.0, కొత్తపల్లి 21.4, గోస్పాడు 20.4, ఆళ్లగడ్డ 20.2, సంజామల 18.2, ఉయ్యాలవాడ, సిరివెళ్ల 17.4, బనగానపల్లి 16.6, దొర్నిపాడు 16.4, కోయిలకుంట్ల 15.8, రుద్రవరం, ప్యాపిలి 15.2, అవుకు 14.2, చాగలమర్రి 9.2 మి.మీ వర్షపాతం నమోదయింది.



ప్రజలకు నీటి సమస్య లేకుండా చేస్తాం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిడిపి పంప్ హౌస్ వద్ద మరమ్మతులు ఆదివారం రాత్రికి పూర్తవుతాయని తెలిపారు. సోమవారం ఉదయం నుంచి నీటి పంపింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. సాయంత్రంలోగా ప్రజలకు నీరు అందిస్తామని తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు హరికిషన్, జాకీర్ హుస్సేన్, మున్సిపల్ ఏఈ జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగూడూరులో ఎలుగుబంటి సంచారం

- భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని ఎర్రగుడూరు గ్రామంలో ఆదివారం ఎలుగుబంటి సంచరించడంతో గ్రామస్తులు భయాందోళన చెందారు. శనివారం రాత్రి గ్రామానికి చెందిన శెట్టి రమేష్ బహిర్భూమికి బయటకు వెళ్ళగా ఎలుగుబంటిని చూసి కేకలు వేస్తూ పరుగులు తీశాడు. గత వారం రోజులుగా మండలంలోని భానుముక్కల, బానకచర్ల, ఎర్ర గూడూరు గ్రామ ప్రజలు ప్రాణాల అరిచేతిలో పెట్టుకొని తిరుగుతున్న పరిస్థితి ఉంది. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు సైతం అత్యవసర పనుల్లో వెళ్లాలంటే ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. నాలుగు రోజుల క్రితం భానుముక్కల గ్రామంలో ఫారెస్ట్ అధికారులు ప్రజల అప్రమత్తంగా ఉండాలని దండోరా కూడా వేయించారు. గ్రామాల్లో రైతులు పొలాలకు రాత్రి వేళల్లో వెళ్లాలంటే ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. ఫారెస్ట్ అధికారులు తిరుగుతున్న ఎలుగుబంటిని బంధించి ఫారెస్ట్‌లోకి వదలాలని ప్రజలు కోరుతున్నారు.



సంచరిస్తున్న ఎలుగుబంటి

పాఠాలు నేర్పిన గురువులను, పాఠశాలను మరువరాదు

- సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మీనారాయణ
- ముగిసిన ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

ప్రతి వ్యక్తి ఎంత హోదాలో ఉన్న పాఠాలు నేర్పిన పాఠశాలను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదని సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సుండిపెంటలోని ప్రభుత్వ వైద్యశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్వ విద్యార్థుల వజ్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. మన ఊరు, మన పాఠశాల, మన గురువులపై ఉన్న అభిమానంతో కాలనీలో



మాట్లాడుతున్న సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ

పూర్వ విద్యార్థుల సహకారంతో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు మెడికల్ క్యాంపునకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైద్య శిబిరానికి హైదరాబాదు, కర్నూలు, నంద్యాలకు చెందిన వైద్య నిపుణులు వచ్చారని, ఉచిత మందులను పంపిణీ చేశామన్నారు. శ్రీశైలం ఆనకట్ట పైలాన్ ఏర్పాటు, జనవరిలో స్పోర్ట్స్ మీట్, ఫిబ్రవరి, మార్చిలో చదువుకుని విద్యావంతులైన వారికి జాబ్ మేళా, ఆగస్టులో పాఠశాలకు ప్రధాన ఘట్టమైన వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకునేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం సుండిపెంట పాఠశాలలో చదివి ఉన్నతాధికారులుగా చేస్తున్న కొంతమంది పూర్వ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిఎన్వి ప్రసాద్, హరినాథ్, చంద్రశేఖర్, అన్న వేణుగోపాల్, రామాంజనేయులు, కిషోర్, ఎలియాజర్, హనుమంత రావు, అన్నవరం వెంకటేశ్వర్లు, శాంతి లతా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై చివరిదాకా పోరాటం

- సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ సెక్రటరీ

ప్రజాశక్తి - డోన్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చివరి దాకా పోరాడుతానని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక మర్రి రాఘవయ్య భవనంలో నాలుగవ బ్రాంచ్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం డోన్ బ్రాంచ్ చైర్మన్ ఎస్‌కె. షబ్బీర్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మర్రి రాఘవయ్య హాజరై మాట్లాడారు. పాయింట్స్ మెన్ క్యాటగిరికి గ్రేడ్ పే స్ట్రక్చర్ లెవెల్ ఒకటి నుంచి ఐదుకు కెరీర్ అభివృద్ధి చెందే విధంగా ఉత్తర్వులు తెప్పిస్తామని, దాని కారణంగా ఒక లక్ష 13 పాయింట్స్ మెన్‌లకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. డోన్ బ్రాంచ్‌లో ఖాళీగా ఉన్న ప్యాసింజర్ డ్రైవర్ ఖాళీలను భర్తీ చేసే విధంగా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తానని చెప్పారు. ఐఆర్ఆర్‌టిలో ట్రాన్స్ఫర్ వచ్చిన వారికి రిలీవ్ చేయకుండా నిలిపి ఉంచడం అమానుషమన్నారు. అధికారులతో మాట్లాడి త్వరగా వారిని రిలీవ్ చేసేటట్లుగా ప్రయత్నిస్తామన్నారు. రైల్వేను ప్రైవేటీకరణ చేయకుండా ఆపడానికి, ఓల్డ్ పెన్షన్ స్కీంను మళ్లీ పునరుద్ధరించడానికి, ఖాళీగా ఉన్న కార్మికుల పోస్టులను భర్తీ చేయాలని, 18 నెలల బాకి ఉన్న డిఏ బకాయిని ఇప్పించాలని, హయ్యర్ గ్రేడ్ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, కరోనాలో చనిపోయిన వారికి ఇండియన్ రైల్వేలో 3 వేల మంది ఉన్నారని, వారికి ఎల్ఐసి కింద 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుంతకల్ డివిజన్ సెక్రెటరీ ప్రభాకర్, డివిజనల్ ప్రెసిడెంట్ బాబు, డోన్ బ్రాంచ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీ మల్లికార్జున, గుత్తి బ్రాంచ్ సెక్రటరీ తిరుమలరెడ్డి, కోశాధికారి ప్రదీప్, వైస్ చైర్మన్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ మర్రి రాఘవయ్య

జిల్లా మహాసభను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూరు

నంద్యాలలో ఈనెల 27, 28వ తేదీల్లో జరుగుతున్న సిఐటియు జిల్లా2వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, జిల్లా నాయకులు రణధీర్, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు కోరారు. ఆదివారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో సిఐటియు పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక వర్గాలకు వారి పోరాటాలకు అండగా నిలుస్తున్న సిఐటియు జిల్లా రెండోవ మహాసభకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, ప్రతినిధులు నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా మార్చేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఈ మహాసభల్లో భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేయనునట్లు తెలిపారు. సమావేశంలో సిఐటియు నాయకులు సురేంద్ర, రైట్ భాష, రఫీ, హుస్సేన్ భాష, కలిముల్లా, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి : ఎస్పి

నంద్యాల కలెక్టరేట్ : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని, వివరాలు చెప్పాలని ఎవరైనా అడిగితే చెప్ప కూడదన్నారు. 4జీ నుంచి 5జీకి మారండని లింక్ వస్తే క్లిక్ చేయరాదని, 5జి సేవలు పొందాలంటే ఫైవ్‌జి సిమ్, 5జి సపోర్ట్ చేసే ఫోన్ ఉండాలని, లింకులు, యాప్స్, ఓటీపీలు కాదన్నారు.

24న రాయలసీమ జోన్ లెవల్ క్రికెట్ పోటీలు

బనగానపల్లె : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 24వ తేదీ కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో రాయలసీమ జోన్ లెవల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కీ.శే, కాటసాని నాగార్జున రెడ్డి జ్ఞాపకార్థం కాటసాని నాగార్జున చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు రూ. లక్ష, రూ.50 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పోటీలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు క్రికెట్ అటకు అర్హులని చెప్పారు. ఈనెల 23వ తేదీలోగా ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించి క్రికెట్ టీం పేరు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9493786057, 94401 57156, 9000101190 నంబర్లను సంప్రదించాలన్నారు.

అహోబిలం వెళ్లే దారి మళ్లింపు

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నుండి అహోబిలం వెళ్లే దారిలో హరినగరం గ్రామం నుండి రోడ్డు మరమ్మత్తులు జరుగుతున్నందున దారి మళ్లించినట్లు రూరల్ ఎస్ఐ నరసింహులు తెలిపారు. ఆళ్లగడ్డ నుండి అహోబిలానికి వెళ్లే యాత్రికులు నరసాపురం మీదుగా వెళ్లి, తిరుగు ప్రయాణంలో అదే దారిలో రాకుండా వయా బాచేపల్లి తండా, బాచేపల్లి, ఆర్ కృష్ణాపురం మీదుగా ఆళ్లగడ్డకు చేరుకోవాలని సూచించారు.

నేడు స్పందన కార్యక్రమం

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ సెంటినరీ హాలులో నేడు స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు పొట్టిపాడులో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'

కోవెలకుంట్ల : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేడు సోమవారం మండలంలోని పొట్టిపాడు గ్రామంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు అమడాల మద్దిలేటి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



టిడిపి నుంచి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి-కోవెలకుంట్ల

మండలంలోని భీముని పాడులో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో కందుకూరి అనిల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షురాలు కందుకూరి రామ సుబ్బమ్మ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గోదుల ఓబుల్ రెడ్డిలతో పాటు వంద కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. ఆదివారం ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపిలో చేరామని వారు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రాం మోహన్ రెడ్డి, కోవెలకుంట్ల మండల కన్వీనర్ భీం రెడ్డి ప్రతాప్ రెడ్డి, కోవెలకుంట్ల ఉప సర్పంచ్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలి : టిడిపి

ప్రజాశక్తి-డోన్

కష్టపడి పండించిన టమోటకు గిట్టుబాటు ధర కల్పించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఇదేం ఖర్మ మన రైతాంగానికి అంటూ ఎద్దేవా చేశారు. టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గోసానిపల్లె, చింతపేట గ్రామాలలో మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పెరిగిన ధరలు, నిరుద్యోగ యువత, గుంతలమయమైన రోడ్లు, అందుబాటులో లేని ఇసుక ధరలు, షాక్ కొట్టించే కరెంటు చార్జీలు ఇలా ఆంధ్రరాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం అస్తవ్యస్తంగా మార్చిందని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనకు స్వస్తి చెప్పి వచ్చే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డిని తప్పకుండా గెలాపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డి పల్లె గోవిందు, బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, రైతు కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు మల్లయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, మనికే రాముడు, చింతలపేట నాయకులు చింతలపేట వెంకటరాముడు, విక్రమార్కరెడ్డి, ఘన మద్దిలేటి, బాలన్న, ఆవుల సుంకన్న, తిరుపాలు, శివయ్య, చంద్ర హాసులు, సుంకన్న, రాముడు, శ్రీరాములు, ఎల్లప్ప, రాజు, శ్యాంసుందర్ రెడ్డి, వెంకట నారాయణ, మద్దయ్య, వేంకటేశ్వర్లు, రంగస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అర్చక సమ్మేళనం

ప్రజాశక్తి - శిరివెళ్ల

రాష్ట్రంలోని దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఆలయాలలో పని చేస్తున్న అర్చకులు ధూప దీప నైవేద్యాల పథకం కింద ఇటీవల అర్చకుల ఖాతాలలో 5 వేల రూపాయలు చొప్పున జమ చేసిన సందర్భంగా ఆదివారం కోటపాడు గ్రామంలో సమ్మేళనం అయ్యారు. అర్చకుల సమస్యల పరిష్కారం కోసం సిఎంను, మంత్రులను కలిసి కృషి చేసిన ఎపి అర్చక సమాఖ్య కార్యదర్శి కోటపాడు శ్రీనివాసాచార్యులను ఘనంగా సన్మానించారు. జంగమ అర్చక పురోహిత సమ్మేళనంలో పలువురు అర్చకులు తమ డిమాండ్ల పరిష్కారం గురించి మాట్లాడారు.

బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

డోన్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసినట్లు ప్రార్థన సమయం నిర్వాహకులు జాన ప్రభాకర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు ఈ ఆహారం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్నా, హెూసన్నా వృద్ధాశ్రమం సూపర్వైజర్ మస్తాన్ బి పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని శ్రీ సుధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు రంగనాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేట్ ల్యాబ్‌లు, క్లినిక్‌లు విచ్చలవిడిగా ప్రజలను దోచుకుంటున్నాయని విమర్శించారు. ఐఎఫ్‌టియు పట్టణ అధ్యక్షుడు జాన్సన్, నాయకులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

గోకవరంలో ఉచిత వైద్య శిబిరం

కొత్తపల్లి : మండలంలోని గోకవరం గ్రామంలో గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాలలో సంఘమిత్ర, ఐఎంఎ మహిళల వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు నర్మద, వసుధ, హరిత, జ్యోతి వాణి, షబనామ్ తదితరులు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో వివిధ గ్రామాలనుండి 150 మంది పాల్గొని వైద్యసేవలను ఉపయోగించుకున్నారు. కార్యక్రమంలో సంఘమిత్ర డాక్టర్ ఉదయ్ శంకర్, చిలుకల వాసుదేవ రెడ్డి, గోకవరం ఆవాస ప్రముఖులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైమ్ న్యూరో క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల సంజీవనగర్ గేట్ సమీపంలో లోటస్ డయాగ్నస్టిక్స్ సెంటర్ మొదటి అంతస్తులో నరాల వ్యాధి నిపుణులు న్యూరాలజిస్ట్ డాక్టర్ సన్నపురెడ్డి భారతీదేవి ఏర్పాటు చేసిన ప్రైమ్ న్యూరో క్లినిక్‌ను ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ఆదివారం ప్రారంభించారు. కన్సల్టేషన్ గదిని, మెదడు గ్రాఫ్ పరీక్ష చేసే ఈఈజి గదిని డాక్టర్ మధు సూదన రావు, డాక్టర్ సోమశేఖర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో డాక్టర్ భారతీదేవి కొత్తగా నరాల వ్యాధికి సంబంధించిన ఆసుపత్రి ప్రారంభించడం పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. డాక్టర్ భారతీదేవి మాట్లాడుతూ వివిధ రకాల తలనొప్పులు, పక్షవాతం, కాళ్ల చేతులు తిమ్మిర్లు రావడం, మూర్ఛ వంటి జబ్బులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ నాగరాజు రెడ్డి, ఐఎంఎ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఎ కోశాధికారి డాక్టర్ అనిల్, సీనియర్ సభ్యులు డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ వరదరాజు, డాక్టర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న డాక్టర్ రవికృష్ణ

జీతాల కోసం ఎదురుచూపులు

- ఆందోళనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు
- బ్యాంకు, వ్యక్తిగత రుణాలు, ఇఎంఐ చెల్లింపులకు ఇబ్బందులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తమ జీతాలు ఎప్పుడు పడతాయా అని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. ప్రతిసారి ఒకటి, రెండు రోజుల్లోనే జీతాలను ప్రభుత్వం ఖజానా శాఖ ద్వారా ఖాతాలో జమ చేస్తుండగా ఈసారి ఎందుకు ఇంత ఆలస్యం చేస్తుందని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. నెల గడిచి 12 రోజులు అవుతున్నా నేటికీ జీతాలు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈఎంఐలు, బ్యాంకు, వ్యక్తిగత రుణాలు ఎప్పుడు కట్టుకోవాలనే మీమాంసలో ఉద్యోగులు ఉన్నారు. సిపిఎస్‌పై ఉపాధ్యాయులు, ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలను అణచివేసేందుకే ఇలాంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుందని, ఉద్యోగుల జీతాలు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా పోలీస్, ఖజానా, రెవెన్యూ, సేల్స్ టాక్స్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్, వ్యవసాయ, ఆరోగ్య, న్యాయ తదితర శాఖలలో పని చేసే ఉద్యోగులకు ఈ నెల 5వ తేదీనే జీతాలు ఖాతాలో జమ అయినట్లు సమాచారం. విద్యా, సాంఘిక సంక్షేమ, ఎస్టి మైనార్టీ సంక్షేమ శాఖలతోపాటు మరిన్ని విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు జీతాలు పడకపోవడంతో ఆ వర్గాల్లో జగన్ రెడ్డి ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం అవుతుంది. పాఠశాలల విద్యాశాఖ లెక్కల ప్రకారం జిల్లాలో ఉపాధ్యాయులు దాదాపు 10 వేల మంది, నాన్ టీచింగ్ స్టాఫ్, ఉద్యోగులు, సిబ్బంది దాదాపు 150 మంది వరకు ఉన్నట్లు సమాచారం. అలాగే పెన్షనర్లు దాదాపు 4 వేల మంది ఉన్నారు. వారికీ కూడా నేటి వరకు పెన్షన్ రాకపోవడంతో వారి పరిస్థితి అగోమ్యగోచరంగా మారింది. కుటుంబ ఖర్చులు, వారి మెడిసిన్ ఖర్చులకు వచ్చే పెన్షన్ వాడుకునేవారు. కానీ ప్రభుత్వం నేటి వరకు వారికి పెన్షన్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మా జీవితాలు ఏమవుతాయో తెలియడం లేదు



సమగ్రశిక్ష ప్రాజెక్టులో దాదాపుగా పది సంవత్సరాల రెండు నెలలుగా అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నా. మా జీవితాలు ఏమవుతావో తెలియడం లేదు. కాంట్రాక్టు, ఔట్ సోర్సిగ్ ఉద్యోగులు ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమౌతున్నారు. సమానపనికి సమానజీతం ఇచ్చి పర్మినెంట్ చేయకపోతే ప్రభుత్వం వచ్చే సాధారణ ఎన్నికల్లో మూల్యం చెల్లించక తప్పదు.

మండ్ల శ్రీనివాసులు,
ఎపి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమాఖ్య.

అన్ని శాఖలకు ఒకేసారి జీతాలు వేయాలి



ప్రభుత్వం అన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఒకేసారి జీతాలు వేయాలి. విడతలుగా వేయడం వలన ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకటో తారీకు జీతాలు జమ చేయాలి. పెన్షనర్స్‌కు ఇబ్బందులు లేకుండా నెల మొదటి రోజే ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసేలా చర్యలు తీసుకోవాలి.

వి.జవహర్ లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి,
ఎపిఎన్‌జిఒ అసోసియేషన్. కర్నూలు ఉమ్మడి జిల్లా.

ప్రభుత్వం ఉద్యోగుల్ని చిన్నచూపు చూస్తోంది



10వ తేది దాటినా పెన్షనర్లకు జీతం పడకపోవడం దుర్మార్గమైన చర్య. గతంలో ఇలాంటి పరిస్థితి చూడలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీతాలు వేయాలి. ప్రభుత్వం ఉద్యోగుల్ని చిన్నచూపు చూస్తుంది. అవకాశం వచ్చినప్పుడు మా సత్తా నిరూపిస్తాం.

మనిశేఖర్ రెడ్డి, నంద్యాల పట్టణ అధ్యక్షులు,
ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్.

కక్షసాధింపు మంచిది కాదు



ప్రభుత్వానికి ఉద్యోగులపై ఇంత కక్షసాధింపు మంచిది కాదు. జీతాల విషయమై ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడంలేదు. కానీ ప్రతి నెలా అప్పులు తెస్తూ జీతాలు ఇస్తున్నట్లు ప్రచారంలో ఉంది. జీతాలు సకాలంలో రాక ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే జీతాలు జమ చేయాలి.

యం.అజాం బేగ్,
ఎస్‌టియు నంద్యాల జిల్లా అధ్యక్షుడు.

ప్రభుత్వంపై పెన్షనర్స్ అసంతృప్తి

పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ వయసులో మెడికల్ అవసరాలు ఎక్కువగా ఉంటాయి. పది రోజులు దాటినా పెన్షన్ రాకపోవడంతో చాలా కష్టంగా ఉంది. ఈ వారంలో కూడా పడేలా కనపడటం లేదు. పెన్షనర్స్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొంచెం తొందరగా వేయాలని కోరుతూ సోమవారం ధర్నా చేస్తున్నాం.

ఎస్‌విఎన్‌వి.ప్రసాద్ రెడ్డి,
జిల్లా ప్రధాన కార్యదర్శి, పెన్షనర్స్ అసోసియేషన్.

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి నాయకులు క్రిష్ణ ప్రసాద్ అనుచరులు 53 కుటుంబాలు ధర్మవరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి సమక్షంలో బిజెపి నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి, గౌరు వెంకటరెడ్డిలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రరాష్ట్రంను ఎటువంటి అభివృద్ధి చేయకపోగా, నిత్యావసర ధరలు పెరిగి భారంతో ప్రజలు బతకడమే కష్టంగా మారిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ధరలు తగ్గాలన్న నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో డోన్ పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, పట్టణఉపాధ్యక్షులు మద్రి ఉపేంద్ర, తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, బిసి సెల్ ఉపాధ్యక్షుడు జిలేబి ధను తదితరులు పాల్గొన్నారు.



గౌరు వెంకట రెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న చేరుతున్న కృష్ణ ప్రసాద్ అనుచరులు



గెలుపొందిన క్రీడాకారులతో శిల్పా కార్తీక్ రెడ్డి, విజయ్ చౌదరి, ప్రజా ప్రతినిధులు, పీఇటీలు

మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని బేతంచెర్ల సర్కిల్లో సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అద్దె భవనంలో హాస్టల్‌కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కార్యదర్శి నిరంజన్, మండల అధ్యక్ష కార్యదర్శులు అశోక్, విజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా మారిందన్నారు. 2018లో అమలు చేసిన మెస్ కాస్మెటిక్ దరలే నేటికీ అమలు చేస్తుడడం వల్ల విద్యార్థులకు పౌష్టిక ఆహారం, నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. వెంటనే నంద్యాల పట్టణంలో ఉన్న బిసి కాలేజ్ బాయ్స్ హాస్టల్‌కి సొంత భవనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. ప్రతిరోజు హాస్టల్లోకి మున్సిపల్ వాటర్ వదలాలని, 2022 ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇనుప పెట్టే, బెడ్ షీట్, మొదలైన వస్తువులు వెంటనే అందజేయాలని, మెనూ పాటించని హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని, ప్రతినెలా హాస్టల్లలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల గర్ల్స్ కన్వీనర్ ఇర్ఫానా బేగం, నాయకులు సునీల్, మాబు, షాన్వాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

- విన్నర్‌గా ప్రకాశం, రన్నర్‌గా విశాఖ జట్లు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న 41వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా ఖోఖో క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. క్రీడా పోటీలను స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు శిల్ప కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగాయి. రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించారు. క్రీడా మైదానాలను స్థానిక కౌన్సిలర్ విజయ్ చౌదరి తన సొంత నిధులు వెచ్చించి తయారు చేయించారు. చివరి రోజు జరిగిన క్రీడా పోటీల్లో ప్రకాశం జిల్లాకు చెందిన క్రీడాకారులు విన్నర్‌గా, వైజాగ్ క్రీడాకారులు రన్నర్‌గా నిలిచారు. విజేతలకు షీల్డ్, ప్రశంస పత్రాలు కార్తీక్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజగోపాల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పువ్వాడ భాస్కర్, కౌన్సిలర్లు సుల్తాన్, రంగస్వామి, యూనిస్, మారుబోతుల విజయ్, హరి ప్రసాద్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, పిఇటిలు ప్రభాకర్, సుబ్బారెడ్డి, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

పిఎస్‌ను డిఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆత్మకూరు డిఎస్‌పి వై.శృతి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి విచారణ చేసి పరిష్కరించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అర్బన్ పోలీసు స్టేషన్ సిఐ విజయ భాస్కర్, ఎస్ఐ ఎన్‌వి రమణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అన్నదాతను, వ్యవసాయాన్ని రక్షించుకుందాం : ఎఐకెఎస్

- అఖిలభారత మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బేతంచెర్ల

దేశానికి అన్నం పెట్టే అన్నదాతను రక్షించుకుందామని, వ్యవసాయాన్ని కాపాడుకుందామని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లంకా సుబ్బారాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఈశ్వరయ్యలు అన్నారు. కేరళ రాష్ట్రం త్రిశూరులో ఈ నెల 13 నుంచి 16 వరకు జరుగుతున్న ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ బేతంచెర్ల పాత బస్టాండ్ కార్యాలయ సమీపంలో, బలపాలపల్లి గ్రామంలో నాయకులు డి.పుల్లయ్య, వై.ఎల్లయ్య ఆధ్వర్యంలో లంకా సుబ్బారాయుడు జెండావిష్కరణ చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు నారాయణరెడ్డి, రాజబాబు, మధు, సంజీవ, ఎస్‌ఏ.కలాం, పెద్ద చిట్టిబాబు, రవి, శివ, మద్దిలేటి స్వామి, వెంకట రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : కేరళ రాష్ట్రంలోని త్రిశూర్‌లో ఈ నెల 13 నుంచి 16 వరకు జరగనున్న ఎఐకెఎస్ 35వ అఖిలభారత మహాసభ సందర్భంగా ఆదివారం మండలంలోని కురుకుంద గ్రామంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మా భాష ఆధ్వర్యంలో బిసి కాలనీ, మెయిన్ సెంటర్‌లో ఎఐకెఎస్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. రైతాంగం పరిస్థితి మరింత క్షీణిస్తుందని అన్నారు. దేశంలోని 540 సంఘాలు ఐక్యమై నిర్బంధాలను ఎదుర్కొని ఏడాది పాటు సాగించిన ఉద్యమానికి తలవంచిన ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సలీం భాషా, గోపాల్, రహిమాన్, లింగస్వామి, సి.వెంకటేశ్వర్లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాములపాడు : ఆల్ ఇండియా అఖిలభారత రైతు సంఘం మహాసభ జయప్రదం కోరుతూ పాములపాడు మండలం లింగాల గ్రామంలో మహిళా సంఘం నాయకురాలు రవణమ్మ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు బి.రామేశ్వరరావు మాట్లాడారు. అఖిలభారత రైతు సంఘం మహాసభలో కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవరిస్తున్న అనేక వ్యతిరేక చట్టాలకు భవిష్యత్తు ఉద్యమాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, బాలయేసు, రంగస్వామి, రైతులు పాల్గొన్నారు.

మిడుతూరు : అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని చింతలపల్లి, తలముడిపి, మిడుతూరులో రైతు సంఘం జెండాలను ఆవిష్కరించారు. మిడుతూరులో వి.రామకృష్ణ అధ్యక్షత వహించగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మండల నాయకులు కె.శివ రాముడు, కె.నరేష్, జిల్లా కమిటీ సభ్యుడు కె.మద్దిలేటి, వ్యకాసం మండల కార్యదర్శి ఓబులేసు, సిఐటియు నాయకులు లింగస్వామి, రైతు సంఘం నాయకులు ఎర్రన్న, డాక్టర్ స్వాములు, శేఖర్, వి.స్వాములు, జయరాముడు, బన్నూరు రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.





ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కమిటీ సభ్యులకు సన్మానం

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్లకు చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా కమిటీలో స్థానం దక్కించుకున్నట్లు మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ నాగేల్ల గురుప్రసాద్ శేస్టి పేర్కొన్నారు. జిల్లా జాయింట్ సెక్రెటరీగా వంకదార సునీల్ కుమార్, కోఆర్డినేటర్‌గా మంచికంటి మనోహర్, ఈసీ మెంబర్‌గా కే.నవీన్ కుమార్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య ప్రెసిడెంట్ నాగేల్ల గురు ప్రసాద్ శేస్టి కమిటీ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నాగేళ్ల గురు ప్రసాద్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ భరత్, ఇతర ఆర్యవైశ్య ప్రముఖుల సమక్షంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా కమిటీ ఎన్నిక జరిగిందన్నారు. కార్యక్రమంలో పొల నాగరాజు, నాగెళ్ల ప్రసాద్, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - గడివేముల

గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 60 మంది విద్యార్థినీ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిపి ఆనందంగా గడిపారు. తాము చదువుకున్న పాఠశాల తరగతి గదులను చూసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం విద్య నేర్పిన గురువులకు ఘనంగా పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఇదే పాఠశాలలో చదివిన తోటి స్నేహితులు విజయనగరంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పని చేస్తున్న రామలింగారెడ్డిని ఘనంగా సత్కరించారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 8 వేల చొప్పున ముగ్గురికి రూ. 24 వేలు, పాఠశాలకు రూ. 80 వేలతో అభివృద్ధి పనులు చేసినట్లు పూర్వపు విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో సుమతి, సుబ్బలక్ష్మి, అరుణ కుమారి, మాధవి, హిమబిందు, వెంకటేశ్వర్లు, బద్రీనాథ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, బాల నాయుడు, రమణారెడ్డి, భూపాల్, నాగభూషణం, లక్ష్మి కాంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం జిల్లా విద్యాధికారి లింగేశ్వర్ రెడ్డిని సత్కరిస్తున్న తోటి స్నేహితులు

రేగడగూడూరులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - వెలుగోడు

మండలంలోని రేగడగూడూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదివారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు నాయకులు తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డితో పాటు గ్రామ మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికి వెళ్లి అందిన సంక్షేమ పథ కాలు, అమలు, వాలంటీర్ల తీరు, సచివాలయాల సిబ్బంది సేవలపై ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ అమానుల్లా, హౌసింగ్ ఎఇ శ్రీను, ఎంపిపి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి

శిక్షణా తరగతులతో నైపుణ్యం పెంపు : ఆర్‌యూ విసి

నంద్యాల : శిక్షణా తరగతుల వల్ల అధ్యాపకుల్లో నైపుణ్యం పెంపొందుతుందని రాయలసీమ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఫ్రొఫెసర్ ఎ.ఆనందరావు తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ, పిజి (అటానమస్) కళాశాలలో అధ్యాపకులకు 'ట్రాన్స్ఫర్మేషన్ అఫ్ టీచర్ టూ ఫెసిలిటేటర్ ఫర్ ఎన్హాన్స్ లెర్నింగ్' కార్యక్రమంపై రెండు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఆర్‌యు వైస్ చాన్సెలర్ ఆనంద రావు, ఫెసిలిటేటర్‌గా బెంగుళూరు కెఎస్‌జి సెంటర్ ఫర్ క్వాలిటీ మైండ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎస్. గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌యు విసి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల ఉపాధ్యాయులు మరింతగా రీసెర్చ్ పబ్లికేషన్స్ చేయుటకు, కొత్త ఆర్టికల్స్ రాయుటకు, వారిలో నైపుణ్యం పెంపోదించుటకు, వారితో పాటుగా విద్యార్థులను రీసెర్చ్ వైపు మక్కువచూపేలా చేయుటకు తోడ్పడతాయని తెలిపారు. అనంతరం ఫెసిలిటేటర్ కెఎస్.గుప్త మాట్లాడారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ జి .రామకృష్ణ రెడ్డి, మేనేజర్ ప్రగతి, వివిధ డిపార్టుమెంటుల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఒకే ఒక్కడు..

- రెండు పశు వైద్యశాలలకు ఒకే పశువైద్యాధికారి
- సిబ్బంది కొరత - ఇబ్బందుల్లో పశు పోషకులు, రైతులు

ప్రజాశక్తి - పగిడ్యాల

రెండు పశువైద్యాశాలలకు ఒకే ఒక్క పశువైద్యాదికారి ఉండడంతో పశు పోషకులు, రైతులు ఇబ్బందులో ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు పశువైద్యాశాలలో సిబ్బది కొరత తీవ్రంగా ఉండంతో పశువులకు లంపీ స్కిన్ వైరస్ అధికంగా ఉండడంతో సిబ్బంది లేక పశువైద్యాదికారి రెండు చోటల విధులు నిర్వహిస్తుండంతో పశువులకు సమయానికి చికిత్స అందక పశవులు మృత్యువాతకు గురయ్యే అకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు పశువులకు వైద్యం అందించేందుకు మొబైల్ వాహనాన్ని ఏర్పటు చేస్తామనడం తప్ప ఆచరణలో అది సాధ్యం కాలేదు. మండలంలోని ప్రాతకొట పశు వైద్యాశాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. పశువైద్యాధికారి ఒక్కడే తప్ప ఇతర సిబ్బంది లేక పోవడంతో పశువులకు చికిత్స చేయించుకునేందుకు వచ్చిన రైతులు, పశుపోషకుల ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు పశువైద్యాధికారి డాక్టర్ సుమన్ పగిడ్యాల పశువైద్యాశాలకు ఇన్‌చార్జి డాక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పగిడ్యాల పశువైద్యాశాలలో విధులు నిర్వహిస్తున్నా డాక్టర్ శృతికీర్తి ప్రసూతి సెలవుపై వెళ్లింది. ప్రాతకొట పశువైద్యాశాల కింద తూర్పు ప్రాతకొట, పడమర ప్రాతకొట, లక్ష్మాపురం, ఎం గణపురం, ఎన్ గణపురం, రైతుపల్లే గ్రామాలు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ప్రాతకొట పశువైద్యాశాలలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని స్థానిక రైతులు, పశుపోషకులు కోరుతున్నారు.

